TIMES OF VARTHA (22-07-2025)1_times of varha main (13-2).qxd 7/22/2025 6:19 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 22 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 359 పేజీలు 08 వెల : 6/-




## పహల్గాంపై దద్దరిల్లిన పార్లమెంట్..


- చర్చకు పట్టుబట్టిన విపక్షాలు
- ఆపరేషన్ సిందూర్, ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ జవాబివ్వాలని డిమాండ్
- ఎటువంటి చర్చ లేకుండానే ఉభయసభలు నేటికి వాయిదా

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు విపక్షాలు పట్టుపట్టడంతో ఉభయ సభల్లో తీవ్ర గందరగోళ వాతావరణ నెలకొంది. కాంగ్రెస్ విప్ మాణిక్యం ఠాకూర్ లోక్‌సభలో వాయిదా తీర్మానానికి నోటీసు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు రణదీప్ సూర్జేవాలా పహల్గాం ఉగ్ర దాడి. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు సభా కార్యకలాపాలను సస్పెండ్ చేయాలని కోరుతూ 267 నిబంధన కింద నోటీసు ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపీలు పెద్ద పెట్టున నినాదాలు చేయడంతో లోక్‌సభలో గందరగోళం ఏర్పడింది. ఆదివారం అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు సభలో చర్చించాల్సిన అంశాలపై పట్టుపట్టడంతో ఆపరేషన్ సిందూర్‌తోపాటు భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలపై కూడా స్పందించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం సూచనప్రాయంగా తెలియచేసింది. ఆపరేషన్ సిందూర్, ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ నుంచి సమాధానం కావాలని లోక్‌సభలో కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

# 25 నుంచి కొత్త రేషన్ కార్డులు

### ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

- ఆగస్టు 10 వరకు మండల కేంద్రాల వారీగా పంపిణీ
- వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి
- ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించం
- ఫర్టిలైజర్ షాపుల ముందు స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలి
- ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- త్వరలో నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో 9695299 రేషన్ కార్డుల ద్వారా. 3.12 కోట్ల మందికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. కొత్తగా దాదాపు 7 లక్షల కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, దీంతో 31 లక్షల మంది లబ్ధి పొందుతారని చెప్పారు. "గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదు. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది. కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలి. కొత్త కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ. ఆందోళన అవసరం లేదు" అని సీఎం అన్నారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 21 శాతం వర్షపాతం తక్కువ నమోదైనా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు.

అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వాతావరణ సూచనలకనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నామని తెలిపారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పీహెచ్‌సీ సెంటర్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "రాష్ట్రంలో ఎరువులు అందుబాటులో లేవని కృత్రిమ ప్రచారం చేస్తున్నారు. ఫలితంగా రైతులు ఆందోళన చెంది షాపుల ముందు బారులు తీరుతున్నారు. ఎరువుల దుకాణాల్లో ఎంత స్టాక్ ఉందో బయట నోటీస్ బోర్డు పెట్టాలి. తెలంగాణకు కేటాయించిన ఎరువుల్లో 20 నుంచి 25 శాతం పక్కదారి పడుతున్నాయని కేంద్రం అంటోంది. పక్క రాష్ట్రాలకు అక్రమ రవాణా చేయడంతో పాటు ఇతర వ్యాపారాలకు సబ్సిడీ ఎరువులను వాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎరువులు పక్కదారి పడితే క్రిమినల్ కేసులు పెట్టండి. రైతులకు నష్టం జరిగే పని చేస్తే కఠిన చర్యలు తప్పవు. టోల్ ఫ్రీ నెంబర్లను షాపులతో పాటు బస్టాండ్లు ఇతర పబ్లిక్ స్థలాల్లో ఏర్పాటు చేయాలి" అని సీఎం అధికారులకు సూచించారు. ఈ ఏడాది కృష్ణా బేసిన్‌లో అంచనాలకు తగ్గట్టుగా వర్షాలు కురిసినప్పటికి గోదావరి బేసిన్‌లో వర్షాలు కురవ లేదన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు,

మిగతా 6లో..

## జిఓ 49 నిలిపివేత


### సిఎం ఆదేశాలతో అటవీశాఖ ఉత్తర్వులు

### కొమురంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఏర్పాటుపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొమురం భీం కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు కోసం ఉద్దేశించిన జీవో 49 అమలును రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీవోను నిలుపుదల చేస్తూ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం సోమవారం మెమో జారీ చేశారు. జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి సీతక్క, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఇతర నేతలతో కలసి మంత్రి సీతక్క ముఖ్యమంత్రిని సచివాయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ జివోను రద్దు చేయాలని కోరుతూ జివో విడుదలైన నాటి నుంచే పెద్ద ఎత్తున ఆదివాసీలు, గిరిజనులు ఆందోళనలు చేస్తూ వచ్చారు. నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు. దీంతో ప్రజావ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జివో అమలును నిలిపివేస్తూ ఆదేశించింది. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వులను కలిపేందుకు వాటి మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్సర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు చేయాలని 2016లోనే బిఆర్ఎస్ పాలనలో బీజం పడింది. 2016 జూన్ 12న దీనికి గత ప్రభుత్వం అంకుర్పార్పణ చేసింది. రాష్ట్ర వన్యప్రాణి బోర్డు మొదటి సమావేశంలో ప్రతిపాదిత ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించాలనే ప్రతిపాదనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్చించింది. ఆ తర్వాత 2017 ఫిబ్రవరి 27న రాష్ట్రవన్యప్రాణి బోర్డు రెండో సమావేశంలో నోటిఫికేషన్ కోసం అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2018 జూన్ 26న ఛీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ప్రతిపాదిత ప్రాంతాన్ని వన్యప్రాణులు అభయారణ్యంగా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2019 జూలై 11న కవ్వాల్ టైగర్ రిజర్వ్ కారిడార్‌కు అనుబందంగా ప్రతిపాదితక ప్రాంతాన్ని ఉపగ్రహ కేంద్రంగా ప్రకటించాలని నిర్ణయించారు.



## రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

### 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు

### అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు.

మిగతా 7లో..

## అచ్యుతానందన్ మృతి వామపక్షాలకు తీరనిలోటు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కేరళ మాజీ సీఎం, కమ్యూనిస్టు యోధుడు వీఎస్ అచ్యుతా నందన్ మృతి వామపక్ష పార్టీలకు తీరని లోటని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పార్టీ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, తక్కలపల్లి శ్రీనివాసరావు, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వారు సంతాప ప్రకటన విడుదల చేశారు. బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన అచ్యుతానందన్ కేరళలో వామపక్ష ప్రభుత్వానికి సమర్థవంతంగా నాయకత్వం వహించి, అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందారని వారు కొనియాడారు.

## భారత ఉప రాష్ట్రపతి రాజీనామా

### అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ

**న్యూఢిల్లీ :** భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్(74) రాజీనామా చేశారు. తన పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అనారోగ్య కారణాలతో, వైద్య సూచనల మేరకు రాజీనామా చేస్తున్నట్టు అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించారు. తన పదవీ కాలంలో మద్దతుగా నిలిచినందుకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, పార్లమెంటు సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నట్టు వివరించారు. దేశ ఉజ్వల భవిష్యత్తుపై చాలా విశ్వాసం ఉన్నదని జగదీప్ ధన్కర్ తన రాజీనామా లేఖలో వివరించారు. ఈ మేరకు భారత ఉపరాష్ట్రపతి ఎక్స్ ఖాతా.. రాష్ట్రపతికి ఆయన పంపిన లేఖను పోస్ట్ చేసింది. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్కర్.. తన పదవికి రాజీనామా చేయటం గమనార్హం.

TIMES OF VARTHA (22-07-2025)1_times of varha main (13-2).qxd 7/22/2025 6:20 AM Page 2



## అమ్మ వారి కృపా కటాక్షాలు ఎల్లవేళల ప్రజలపై ఉండాలి

**తెలంగాణాలో అమ్మవార్ల ఫలహారం బండ్లు యువతలో ఆత్మగౌరవాని, ఐక్యతను, భక్తి శ్రద్ధలను పెంపొందిస్తాయి..**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో ముఖ్య అతిధిగా పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉత్సవాలు, జాతరలు మన సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయియన్నారు. నేటి తరం యువతకు వీటి గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకుల ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్, యాదవ సంఘం సభ్యులు, ఉదయ్ మిత్రమండలి, అంజి రెడ్డి, రవి ముదిరాజ్, పుష్ప రాజ్, మైకేల్, శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, శంకర్, రామేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా ఫిర్యాదు పట్ల హుటాహుటిన స్పందించిన పోలీసు కమిషనర్

**సత్వర చర్యలు తీసుకోవాలి ఆదేశాలు జారీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



పోలీస్ కమిషనర్ కార్యాలయానికి మహిళా ఫిర్యాదుదారులు తన గోడు వినిపించుకోవడానికి పోలీస్ కార్యాలయానికి వచ్చారు. ఉదయం సమయంలో అప్పుడే అటువైపు నుంచి పోలీస్ కార్యాలయానికి వస్తున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆ మహిళా ఫిర్యాదురాలిని చూసి తన కారులో నుంచి దిగి త్వరితగతిన మహిళా ఫిర్యాదుదారురాలు వద్దకు వెళ్లి ఫిర్యాదును తీసుకొని ఆమె సమస్యను క్షుణ్ణంగా విన్నారు. ఫిర్యాదుదారు ఐన మహిళ పేరు భామని సవిత. టౌన్ – 2 పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన వారిని తెలిపారు. తన భర్త వేధింపులు, అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని బాధితురాలు సిపికి వివరించారు. ఈ మహిళ ఫిర్యాదిరాలి సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కు ఆదేశాలు జారీ చేశారు.

## హైదర్‌నగర్ డివిజన్లో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం..

**ముఖ్యఅతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమిటీ హాల్‌లో ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్, టెంట్ హౌస్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్ హౌస్ ఓనర్ సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూ..ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే దిశగా ఇలాంటి హెల్త్ క్యాంపులు ఎంతో అవసరం" అన్నారు.శిబిరంలో ఈసీజీ, 2D ఎకో, ఎక్స్‌రే, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోడులు, ఔషధాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 400 మందికి పైగా కాలనీ వాసులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్స్, స్టాప్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఫలహారం బండి మహోత్సవం.

**పాల్గొన్న భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బోనాల పర్వదిన సందర్భంగా, తారా నగర్ పోచమ్మ టెంపుల్, తుల్జా భవాని టెంపుల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొనడం జరిగింది.



## కాల్పోల్ తండాను సందర్శించిన కలెక్టర్

**వైద్య శిబిరం ఆకస్మిక తనిఖీ**

**పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / మోపాల్



మోపాల్ మండలంలోని కాల్పోల్ తండాను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. తండాలో పలువురికి జ్వరాలు సోకిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వర పీడితుల వివరాలను, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి అధికారులను వివరాలు తెలుసుకున్నారు. జ్వరాలు ప్రబలేందుకు గల కారణాలను గుర్తిస్తూ, పరిస్థితి అదుపు తప్పకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జ్వరాలు, ఇతర అనారోగ్య కారణాలతో అస్వస్థతకు గురైన వారికి మెరుగైన చికిత్సలు అందించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానికులు వైద్య శిబిరాన్ని సందర్శించి తగిన చికిత్సలు పొందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని స్థానిక అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాల నడుమ నీరు నిలువ ఉండకుండా చూడాలని, పారిశుధ్య సమస్య నెలకొనకుండా శానిటేషన్ పనులు జరిపించాలన్నారు. మురికి కాల్వలు, నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా తండాలోని ఆయా నివాస ప్రాంతాలను సందర్శిస్తూ, స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నివాస ప్రాంతాల నడుమ నిరుపయోగంగా ఉన్న టైర్లు, ఇతర వస్తువులను గమనించిన కలెక్టర్, వాటిని నివాస ప్రదేశాలకు దూరంగా పారవేయాలని స్థానికులకు హితవు పలికారు. లేనిపక్షంలో దోమలు వ్యాప్తి చెంది జ్వరాలు, సీజనల్ వ్యాధులు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. మరో వారం రోజుల పాటు తండాలో వైద్య శిబిరం ఉంటుందని, జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే శిబిరాన్ని సందర్శించి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. పరిస్థితి అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తండా వాసులకు కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ అధికారి డాక్టర్ తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మోపాల్ ఎంపీడీఓ రాములు, ఎంపీఓ కిరణ్ తదితరులు ఉన్నారు.



## "తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బోనాలు"

**నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బోనాల పండుగ అని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు అన్నారు. నిజామాబాద్ నగరంలోని బహుజన కాలనీలో నిర్వహించిన బండ పోచమ్మ బోనాల పండగ వేడుకలకు నుడా చైర్మన్ కేశ వేణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బోనాల ఊరేగింపు సందర్భంగా జోగిని సుచిత్ర విన్యాసాలతో ఆకర్షణగా ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా నూడ చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బోనాలు అని అన్నారు. ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ద్వారా ప్రజలు సుఖశాంతులతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరుగుతుందని అన్నారు. బహుజన కాలనీ ప్రజలు కుల మతాలకు అతీతంగా ఉంటూ బోనాల ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. బహుజన కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున కూడా ప్రతిష్టాత్మకంగా బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామర్తి గోపికృష్ణ, వేణురాజ్, పార్థసారథి, రాజేష్, మల్యాల గోవర్ధన్ లను ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ నాయకులు గంగ, జరీనా, రక్ష, బహుజన కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు మారుతి, అలీ, లక్ష్మి, శాధుల్ ఖాన్ కలిసి పూలమాలలు, శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు.



## భద్రత ప్రమాణాలు పాటిస్తూ... స్వీయ రక్షణతో పని చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి భద్రత ప్రమాణాలు పాటిస్తూ, స్వీయ రక్షణతో పనిచేస్తే ప్రమాదాలను నివారించవచ్చునని ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్ లు తెలిపారు. సోమవారం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్(ఎస్డిటిసి) లో రక్షణ అంతర్గత విభాగంచే ఈపి ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్లకు రెండు రోజుల సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపై శిక్షణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈపి ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్స్ భద్రత ప్రమాణాలు పాటిస్తూ, స్వీయ రక్షణతో, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. గనులలో ప్రమాదాల నివారణకు సిఎంఆర్ 2017 లో నిర్దేశించిన రెగ్యులేషన్ ప్రకారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపరచడం, ఎస్ఎంపి పాటించాలని, ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత సూపర్వైజర్లు, అధికారులకు తెలియజేసి, భద్రత చర్యలు చేపట్టి, ప్రమాదాలు నివారించాలని తెలిపారు. సింగరేణిలో రక్షణ పెంపొందించడానికి యాజమాన్యం చక్కటి బాధ్యతలు,శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేశారు.ఈపీ ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్స్ అన్ని రక్షణ చర్యలను పూర్తిగా అవగాహన చేసుకోని, ప్రమాద రహిత సింగరేణిగా లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి భూశంకరయ్య, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జివిటిసి మేనేజర్ శంకర్, రక్షణాధికారి విజయ్ కుమార్, వృత్తి శిక్షకులు అశోక్ లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముసాపేట బోనాల ఉత్సవాలు..

**ముసాపేట డివిజన్ అధ్యక్షులు కలికోట శంకర్ అధ్యర్యంలో ఫలారం బండి ఊరేగింపు..**

**ముఖ్య అతిధి గా తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, స్థానిక సీనియర్ నాయకుడు సాయి గౌడ్...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బోనాల ఉత్సవాల శోభను మరింతగా పెంచుతూ మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహంకాళి బోనాలు,ఫలారం (ఫలహారం) ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం ముసాపేట లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత గుప్తా, స్థానిక సీనియర్ నాయకుడు సాయి గౌడ్ తో కలిసి ప్రత్యేక అతిథిగా హాజరై అమ్మవారికి బోనం సమర్పించి ఫలహారం బండి పాల్గొన్నారు. భక్తుల పెద్ద రద్దీతో మూసాపేట్ వీధులు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి.ముసపేట లో తన స్వగృహం నుంచి ప్రభాతంనుంచి ఆలయ ప్రాంగణంలోనే వేడుకలు ప్రారంభమయ్యాయి. పండ్లతో, పూలతో అలంకరించిన ఫలహార బండి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపు కలికోట శంకర్ ఇంట్టి వద్ద ప్రారంభమై ముసాపేట వీధుల గుండా సాగి దేవాలయం వద్ద ముగిసింది. మార్గమధ్యంలో మహిళలు సంప్రదాయ బోనాల తొట్టెలతో, పిల్లలు రంగురంగుల దండలతో పాల్గొని జోష్‌ను పెంచారు.డప్పు, తశా, డీజే డోలు శబ్దాలతో వాతావరణం మారుమ్రోగింది. కార్యక్రమం సందర్భంగా కలికోట శంకర్ స్థానిక సమాజం ఐక్యతను ఉద్దేశిస్తూ "మన ఊరు అందరూ కలిసి పూజిస్తేనే పండుగ సంపూర్ణం" అని పేర్కొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కల్వ సుజాత గుప్తా భక్తులతో కలిసి అమ్మవారికి ఫలహారం సమర్పించి, ఆర్యవైశ్య సమాజం సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సాయి గౌడ్ స్థానిక యువత స్వచ్ఛంద సేవకుల కృషిని ప్రశంసించారు. సామాజిక సేవ భాగంగా పేద కుటుంబాలకు పండ్ల ప్యాకెట్లు, చిన్నారులకు పాలు-పండ్ల పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, పర్యావరణ హితమైన సంచులు వాడాలని అవగాహన కల్పించారు. భారీ రద్దీ దృష్ట్యా పోలీసులు ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపులు ఏర్పాటుచేయడంతో కార్యక్రమం ఎటువంటి అవాంతరమూ లేకుండా ముగిసింది.కార్యక్రమం లో భక్తులు భారీ గా పాల్గొన్నారు...



TIMES OF VARTHA (22-07-2025)1_times of varha main (13-2).qxd 7/22/2025 6:20 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# జిఓ నెంబర్ 49ని వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు ఆధ్వర్యంలో జిఓ కాపీలు దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 49 ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) డివిజన్ అధ్యక్షుడు గంధం రవి, సిపిఎం మండల నాయకుడు పెద్ద లచ్చన్న లు డిమాండ్ చేశారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ లో భాగంగా సోమవారం మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి సివిక్, రైల్వే సైడ్ అడ్డాలో జిఓ కాపీలను దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతరం రవి, లచ్చన్న లు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ఆదివాసీ, పేదలను వారి గ్రామల నుంచి,భూముల నుంచి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందని, వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిఓ నెంబర్ 49 ని తీసుకు వచ్చి, ఈ జిఓ అమలు జరపడం కోసం దొడ్డి



దారిన ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. దీని వలన 339 గ్రామాలు,3 లక్షల ఎకరాల భూమిని ఆదివాసీలు,పేదలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే కవ్వాల్ టైగర్ జోన్,ప్రాణహిత కృష్ణ జింకల ప్రాంతం,శివ్వారం మొసళ్ళ సంరక్షణ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరిగిందని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాల వైఖరి ఆదివాసీలకు,పేదలకు వ్యతిరేకంగా, వారి జీవితాలను పూర్తిగా నాశనం చేసేలా ఉన్నాయని విమర్శిం చారు. కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు బానిసలను చేసే కుట్రలను సైతం బిజెపి మోడీ ప్రభుత్వం, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఆదివాసీ, గిరిజన, పేదలే కాకుండా కార్మికవర్గం సైతం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తమ విధానాలను విరమించుకో కుంటే ఐక్య పోరాటాలను ఉధృతం చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం నాయకులు లక్ష్మి, స్వరూప, రాజేశ్వరి, రాజయ్య, బానయ్య, రవీందర్, వెంకటేశ్వర్ రావు, నరేష్, అరుణ్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏలుపుల రాజేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల రాజేశం నియమితులయ్యారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని స్నేహ ఇన్ ఫంక్షన్ హాల్ లో సంఘం మంచిర్యాల సర్కిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనందం, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా ఏలుపుల రాజేశం, కార్యదర్శిగా పసరకొండ శ్రీనివాస్ లు నియమితులయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ జెడ్ ఉత్తమ్, బెల్లంపల్లి డిఈ బి రాజన్న, మంచిర్యాల డిఈ కైసర్, బెల్లంపల్లి డివిజన్ లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలలో పాల్గొన్న వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బోనాల పర్వదిన శుభసందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ, శివమ్మా కాలనీ, ఇంద్రహిల్స్ లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ఊరేగింపు కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా డివిజన్ లోని అన్ని అమ్మవారి ఆలయాలలో కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాల ప ండుగ జరుపుకోవడం జరిగిందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సాగుతున్న తీజ్ ఉత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మండలంలోని నసుల్లాబాద్ మండలంలోని సంఘం తండాలో బంజారా సాంస్కృతిక పండుగ తీజ్ ఉత్సవా లు ఘనంగా జరుగుతున్నాయి. ప్రకృతిని ఆరాధించే ఈ పండుగలో భాగంగా ఎనిమిది రోజు ఘనగోర్ విగ్రహాలను మట్టితో తయారు చేసి, పూజలు నిర్వహించి, నిమజ్జనానికి తీసుకెళ్లారు. రేపు 9వ రోజు తీజ్ నిమజ్జన కార్యక్రవ ం వైభవంగా జరగనుంది. ఈ పండుగ బంజారా సాంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో బంజారా సోదర, సోదరీమణులు, కుల పెద్దలు, యువతి ,యువకులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఓబీసీ జాతీయ 10వ మహాసభలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



అఖిలభారత జాతీయ ఓబీసీ పదవ మహాసభలు ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు బీసీలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, పట్టణ యువజన అధ్యక్షుడు ముదారపు శేఖర్ లు కోరారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీలు ఒకవైపు మేమెంతో, మాకు అంతా అనే నినాదంతో తమ హక్కుల కోసం పోరాడి, విజయాలు సాధించుకుంటూనే మరోవైపు పాలితులుగా ఉన్నవారు నేడు పాలకులు కావాలనే ఎజెండాతో అంతిమంగా రాజకీయ అధికారాన్ని సాధించాలని పోరు సలుపుతున్నారన్నారు. రాజ్యాధికారాన్ని సాధించి, బీసీల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రవ ంలో సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, జాడ క్రాంతికుమార్, చెప్పాల రమేష్, కలీం, యోగానంద రావు, సంపత్, ఖలీల్, ఎర్రన్న, యాదగిరి, రమేష్, యువజన నాయకులు గరిగె సుమన్, ముష్కె అఖిల్, శ్రావణ్, అర్కటి రవీందర్, అనిల్, ఓమేశ్వర్ లు పాల్గొన్నారు.

# బారాస కార్యకర్తను పరామర్శించిన షేక్ జుబేర్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండలంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎండి హర్షత్ అనారోగ్యంగా ఉ న్నారన్న విషయం తెలుసుకున్న బాన్సువాడ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ సోమవారం నాడు పార్టీ కార్యకర్త హర్షత్ ని పరామర్శించడం జరిగింది.ఆయనతో పాటు శివ సూరి సాయిబాబా, గండ్ల కృష్ణ, మోస్రా మండల నాయకులు ప్రశాంత్ ,గణేష్ , తదితరులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# డిస్ట్రిక్ట్ 3150లో నిజామాబాద్ రోటరీ క్లబ్ ప్రత్యేక స్థానం గర్వకారణం

## ఇన్స్టాలేషన్ ఆఫీసర్, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్. వీ. రామ్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ రోటరీ డిస్టిక్ట్ 3150లో ప్రత్యేక స్థానం సాధించిందని తెలపడంలో గర్వపడుతున్నానని ఇన్స్టాలేషన్ ఆఫీసర్, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్. వీ. రామ్ ప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ వారి నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం స్థానిక న్యాల్కల్ రోడ్ లో గల రోటరీ కమ్యూనిటీ హాలులో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 73వ వార్షిక ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. నూతన అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వార్షిక సంవత్సరం 2025 - 26 అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ సుందర్ అగర్వాల్, గోవింద్ జవహర్ తోపాటు కార్యవర్గ సభ్యులతో పాటు నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ 2025 - 27 చైర్మన్ ఆకుల అశోక్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథి, ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా రోటరీ జిల్లా మూడు 3150 గవర్నర్ డాక్టర్ రామ్ ప్రసాద్, ప్రత్యేక అతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, రోటరీ రోటరీ జిల్లా 3150 మాజీ గవర్నర్ రాత్రిక గౌతమ్, ఇండక్షన్ ఆఫీసర్గా రోటరీ జిల్లా 3150 అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డిస్టిక్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ 73 సంవత్సరా నుంచి సమాజానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ నిజామాబాద్ రోటరీ క్లబ్ రోటరీ జిల్లా 3150లో ప్రత్యేక స్థానం సంపాదించినదని తెలపడంలో గర్వంగా ఉంది అన్నారు. ఇక ముందు కూడా విశేషమైన ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశం అంతర్జాతీయ స్థాయిలో కూడా పేరు ప్రఖ్యాతలు పొందా లని కోరారు. పిడిజి గౌతమ్ నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలుపుతూ నిజామాబాద్ క్లబ్ సభ్యులు ప్రతి సంవత్సరం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇందులో ముఖ్యంగా ఆరోగ్యం, విద్య వంటి అంశాలలో సహా సహకారాలు అందిస్తారని తెలిపారు. అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క సంస్థకు యువతే ముఖ్యమైన ఆదరణని తెలిపారు. అనంతరం వీరంతా నూతన క్లబ్, ట్రస్ట్ సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమములో మాజీ అధ్యక్ష కార్యదర్శులు బిరెల్లి విజయరావు, రేకులపల్లి గంగారెడ్డి, ట్రస్ట్ మాజీ చైర్మన్ వేద్ ప్రకాష్ మిట్టల్ లతోపాటు మాస్టర్ ఆఫ్ సెర్మని గా రాజ్కుమార్ సుబేదార్, డాక్టర్ అంకిత్ అగర్వాల్, కోశాధికారి 2024 - 25 భరత్ పటేల్, కోశాధికారి 2025 - 26 జుగల్ జాజు లతో పాటు అధిక సంఖ్యలో రోటరీ కుటుంబ సభ్యులు, మార్వాడి సమాజ్ సంఘ సభ్యులు, ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు, బాపూజీ వచనాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులు, రాజస్థానీ శిక్ష సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడాకారులకు డ్రెస్సులు, కిట్లు అందజేయాలి

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని క్రీడాకారులకు డ్రెస్సులు, కిట్లు ఇవ్వాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య కోరారు. ఈ మేరకు ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలకు సంబంధించి గత రెండు సంవత్సరాలుగా 2023-24, 2024-25 క్రీడాకారులకు డ్రెస్సులు, కిట్లు ఇవ్వలేదని, దీంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్రీడాకారులకు క్రీడలకు సంబంధించిన పరికరాలు అందజేస్తే, వారు మరింత నైపుణ్యత చూపించి, సింగరేణికి మంచి పేరు తీసుకువస్తారని తెలిపారు. యాజమాన్యం దీనిపై చొరవ చూపి, త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యపై ఏరియా ఇంచార్జ్ జిఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు వై సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి బాపు, ఏరియా కమిటీ నాయకులు ఆంజనేయులు, పిట్ కార్యదర్శులు సాంబయ్య, నక్క బాబు లు పాల్గొన్నారు.



# నిలకడగా విద్యార్థినుల ఆరోగ్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు అస్వస్థతకు గురికావడంతో వారిని ఆసుపత్రిలో చేర్పించి, వైద్య సేవలు అందిస్తున్నామని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసిస్తున్న బి తరుణి జ్వరంతో, బి రేవతి టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా, వారిని మాత శిశు ఆసుపత్రిలో చేర్పించి, వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, చికిత్స కొనసాగుతుందని, ఏటిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి వెంట ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కొంతమంది కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి, గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# ప్రమాద రహిత ఉత్పత్తి, ఉత్పాదకతే సింగరేణి ధ్యేయం

## ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించడమే సింగరేణి సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని సింగరేణి ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్ తెలిపారు . హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏరియాలోని జివిటిసి లో సోమవారం ఫ్రెంట్ లైన్ సూపర్వైజర్లకు స్ట్రక్చర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘు కుమార్ లు ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జివిటిసి లో 12 రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి మొండగోడకు సూపర్వైజర్ల పాత్ర చాలా కీలకమని, ఈ కార్యక్రమంలో వారి యొక్క నైపుణ్యాలు మెరుగుపరచుకొని, సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంతో నైపుణ్యత మెరుగుదల అవుతుందని, దాంతో రక్షణ పెరుగుతుందని, తద్వారా ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో శిక్షకులు చెప్పే పూర్తి మెలకువలు నేర్చుకొని, సింగరేణి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జివిటిసి మేనేజర్ శంకర్, విటిసి శిక్షకులు అశోక్ కుమార్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 22-07-2025


# కొత్తపల్లి శ్రీనివాస్‌కు ఏరియా స్టోర్స్ ఉద్యోగుల ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని ఏరియా స్టోర్స్ లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శనివారం అనారోగ్యంతో మృతి చెందిన కొత్తపల్లి శ్రీనివాస్ కు సోమవారం ఏరియా స్టోర్స్ ఉద్యోగులు ఘనంగా నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పిస్తూ, ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిజిఎం ఎస్ఈ(ఈ అండ్ ఎం), స్టోర్స్ ఇంచార్జ్ ఎస్ సురేష్ మాట్లాడుతూ, కొత్తపల్లి శ్రీనివాస్ మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సింగరేణి యాజమాన్యం, ఏరియా స్టోర్స్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే శ్రీనివాస్ మృతి చెందాడని ప్రచారం జరగడం బాధను కలిగించిందని, అది పూర్తిగా అవాస్తవమని తెలిపారు. మే 6న ఏరియా స్టోర్స్ లో శ్రీనివాస్ కు ఒక తేనెటీగా కుట్టగా, అతను ఎవరికి చెప్పకుండా కేకే 1 డిస్పెన్సర్ కి చికిత్స కి వెళ్లగా, వైద్య పరీక్షల్లో అతనికి బిపి అధికంగా ఉండటంతో వైద్యులు ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని తెలుపగా, అక్కడి నుండి ఎవరికి తెలుపకుండా శ్రీనివాస్ స్టోర్స్ కు తిరిగి వచ్చాడు. ఆసుపత్రి సిబ్బంది ఏరియా స్టోర్స్ కు ఫోన్ చేసి, విషయం తెలపడంతో వెంటనే శ్రీనివాస్ కు ఆరోగ్యం మంచిగా చూసుకోవాల్సిందిగా సూచిస్తూ, ఒక అటెండర్ ను ఇచ్చి, తిరిగి ఆసుపత్రికి పంపించడం జరిగిందని, ఆసుపత్రిలో శ్రీనివాస్ ను అడ్మిట్ చేసి, వారి కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడం



జరిగిందన్నారు. అనంతరం రెండు రోజుల తర్వాత శ్రీనివాస్ ఆసుపత్రి నుండి ఫిట్ తీసుకొని వచ్చి, తిరిగి విధుల్లో చేరాడు. కొద్దిరోజులు విధులు నిర్వహించిన అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి క్షీణించి, బ్రెయిన్ స్ట్రోక్ గురై ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యి, వైద్య చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. ఈ విషయంపై నిజా నిజాలు తెలుసుకోకుండా స్టోర్స్ అధికారులు నిర్లక్ష్యం మూలంగానే శ్రీనివాస్ మృతి చెందాడని వదంతులు సృష్టించారని, తమ తోటి సన్నిహితుని కోల్పోయిన తమకు ఈ వార్త మరింత తీవ్ర భాదను కలిగించిందన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి సింగరేణి యాజమాన్యం, ఏరియా స్టోర్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. శ్రీనివాస సహ ఉద్యోగి అక్తర్ పాషా మాట్లాడుతూ, ఆరోజు శ్రీనివాస్ తమతో పాటు పనిచేస్తున్న క్రమంలో ఆసుపత్రి నుండి ఫోన్ రావడంతో అక్కడే ఉన్న అధికారి సురేష్, శ్రీనివాస్ కు అతని ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా వివరించి, చికిత్స చేయించుకుని రావాల్సిందిగా సూచిస్తూ, తనను అతనికి తోడుగా ఆసుపత్రికి పంపించాడని, తాను శ్రీనివాస్ ను ఆసుపత్రిలో అడ్మిట్ చేసి, వారి కుటుంబ సభ్యులకు విషయం తెలిపి, తిరిగి నా విధులకు హాజరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల విద్యాలయంలో సోమవారం నాడు సైబర్ నేరాలు, డ్రగ్స్ ,షీ టీం, రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు నేరాల నిర్మూలనపై అవగాహన కల్పించారు .పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగారం, విద్యాలయం ప్రిన్సిపాల్ మాధవరావు, వైస్ ప్రిన్సిపల్ రాహుల్, రామచందర్, తిరుపతి, తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో సోమవారం నాడు టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండలం బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్‌లను సన్మానించిన కాసుల బాలరాజు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్ లను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఘనంగా సత్కరించారు. సోమవారం ఆయన నివాసంలో నూతనంగా పదవులు చేపట్టిన పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్ లను పూలమాలలు, శాలువాలతో, ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రజాసేవ లో నిమగ్నమైన వారికి వారి కుల సంఘాల ఉన్నతికి కృషి చేయాలన్నారు. బాన్సువాడ నుంచి ఉన్నత స్థానాలకు ఎదిగిన వీరిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాన్సువాడ ప్రాంతానికి చెందిన వ్యక్తులు జాతీయ, రాష్ట్రస్థాయిలో పదవులు చేపట్టడం బాన్స్వాడకే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏరువాల కృష్ణారెడ్డి ,జంగం గంగాధర్, నార్ల రవీందర్ గుప్తా, ఏ జాజ్ ,నార్ల సురేష్, నార్ల నందకిషోర్ గుప్త, మహ్మద్ గౌస్, నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, తదితరులు, పాల్గొన్నారు.

# బారాస విస్తృతస్థాయి సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో మాజీ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మోరే సులోచన కిషన్ నివాసం వద్ద టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బాన్సువాడ నియోజకవర్గ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ అధ్యక్షాన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పైన విపరీతమైన వ్యతిరేకత మొదలైందని ,మనము చేసిన అభివృద్ధి నీ ప్రజలు మరిచిపోలేదు, ఏ గ్రామంలోనైనా కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, ఏ ఇంట చూసినా టిఆర్ఎస్ పార్టీ పథకాలు లేని ఇల్లు లేదని తెలిపినారు. కాబట్టి మనమందరము కలిసికట్టుగా, ఐక్యమత్యంతో, అందరము కలిసి పని చేస్తే రాబోయే స్థానిక ఎన్నికలలో మన పార్టీ నుంచి నిలబెట్టిన వారిని అఖండ మెజార్టీతో గెలిపించి మన సత్తా ఏందో చూపిస్తామని తెలిపినారు. అలగే జలల్పూర్ లో విస్తృతస్థాయి సమావేశం సమావేషం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మోరే కిషన్ , యువ నాయకులు సమీర్, పోతంగల్ మండల నాయకులు సుదం నవీన్, మాజీ ఎంపీటీసీ పారూక్ ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ , మాజీఉపసర్పంచ్ దేవేందర్, నాయకులు దిలీప్ పటేల్, తెల్లా అరవింద్, అంబటి గంగా ప్రసాద్, కప్ప సంతోష్, రాజు, విష్ణు, ఆరిఫ్, ఎజాస్ ముక్తార్, హైమద్, ఆంజనేయులు,బాన్సువాడ నాయకులు రమేష్ యాదవ్, సాయిబాబా, గాండ్ల కృష్ణ, శివ సూరి, మన్నె అనిల్, లక్ష్మణ్ పీటీ సార్, జలాల్‌పూర్ నాయకులు ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్,జీషాన్ ఆయా గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# పెన్సిల్ పై బోనమెత్తిన మహిళా బొమ్మ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణలో బోనాల పండుగ సందడి నెలకొంది .ఈ సందర్భంగా బాన్సువాడ మండలం సోమేశ్వర గ్రామానికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ మోహన్ తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అప్సర పెన్సిల్ లోని గ్రాఫైట్ పై బోనాలు తీసుకెళ్తున్న మహిళ చిత్రాన్ని అత్యద్భుతంగా చెక్కి అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఆయన సూక్ష్మ కళకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# గాంధీనగర్ లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





భారీ వర్షంలోనూ సాగుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ పర్యటన. మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం గాంధీనగర్ గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం. అలాగే నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై డిప్యూటీ సీఎం కి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ,ఎండిఓ చుంచు శ్రీనివాసరావు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సోయం రఘు, ఇతర శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క ఎప్పుడొొచ్చినా వర్షమే

## అన్నదాతల్లో ఆనందం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



భట్టి విక్రమార్క నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా వర్షమే.. ఆయన వస్తూనే వర్షాన్ని వెంటబెట్టుకోస్తారు అన్న మాట సోమవారం నియోజకవర్గమంతా మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. వర్షం అంటే పల్లె జనం అంతా హర్షిస్తారు.. దానికి తోడు వరాలు కురిపించే, అభివృద్ధి పూలు పూయించే మనసున్న నేతకు వర్షం జత కావడంతో సోమవారం నియోజకవర్గం అంతటా ఆనందోత్సాహాలు వ్యక్తం అయ్యాయి. భారీ వర్షం అయినప్పటికీ తమ మనసున్న నాయకుడు వెంట పిల్లలు మొదలు, వృద్ధుల వరకు కండువాలు కప్పుకొని రైతులు, కొంగులు కప్పుకొని మహిళలు, కేరింతలతో చిన్నారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట పరుగులు తీశారు. గత వారాకాలం సీజన్లోనూ ఈ తరహా పరిస్థితి కనిపించిందని సర్వత్ర చర్చ మొదలైంది. తాజా వర్షాలతో ఇక పాడి పంటలకు కొదవలేదని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారీ వర్షం అయినప్పటికీ నిర్దేశించుకున్న కార్యక్రమాలన్నీ భారీ జనసందోహం మధ్య విజయవంతంగా కొనసాగాయి.

# వీరమణి మృతి పట్ల సంతాపం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పొద్దుటూరు గ్రామనికి చెందిన సిపిఐ నాయకులు చేబ్రోలు ఇంద్రసేన సతీమణి చేబ్రోలు వీరమణి మృతి పట్ల సంతాపం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ ,సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ,ఏపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవిందరావు, ఎర్ర బాబు, ఏనుగు వెంకటేశ్వరావు, పోటు కళావతి ,సీతామాలక్ష్మి పావులూరి మల్లికార్జున్, శివరామకృష్ణ, ఇటికాల రామకృష్ణ ,సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, వెంకటనరసయ్య తదితరులున్నారు.



# ఆర్థిక సహాయం కావాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సోమవారం కురిసిన వర్షానికి కోమట్ల గూడెం గ్రామం చింతకాని మండలం కౌలురైతు బత్తుల సాంబయ్య రెండు ఎకరాలు పత్తి పంట వేసినాడు . కురిసిన వర్షానికి పత్తి చేను మొత్తం వరదకు కొట్టుకోవడం జరిగింది . కావున ఈ రైతును ప్రభుత్వం ద్వారా గా ఆర్థిక సహాయాన్ని కోరుకుంటున్నాడు.

# భువనగిరి అభివృద్ధి ప్రదాత కుంభం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ

## భువనగిరి, బీబీనగర్ మండలాలలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల అందజేత

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి

ప్రతి పేదవాడు కడుపునిండా సన్న బియ్యం తినాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా బృహత్తర కార్యక్రమం చేపట్టిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ గార్డెన్ లో, బీబీనగర్ మండలంలోని పిఆర్‌జి గార్డెన్‌లో కొత్త కుటుంబాలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి మండలంలో పండుగ వాతావరణం ప్రజలు జరుపుకుంటున్నారని ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. అందులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో నూతన కార్యక్రమాలలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గొప్పదని ఆయన అభివర్ణించారు. ప్రతి పేదవాడి చిరకాల కోరిక రేషన్ కార్డుల పంపిణీ అని. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంతో కానీ నూతన రేషన్ కార్డుల చారి తమ ప్రభుత్వంతో సాధ్యమైందని, ఈ కార్యక్రమం నిరంతర కార్యక్రమాన్ని, తేజ అర్హులైన ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. రేషన్ కార్డులు అంటే కేవలం ఆహార భద్రత కాదని, ప్రతి పేదవాడి ఆత్మగౌరవాన్నీ పెంచేటివి రేషన్ కార్డులేఅని ఆయన అన్నారు. అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్




కార్డులు పొందని వారు ఎవరైనా, ప్రస్తుతం వారు కలిగి ఉన్న రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు కావాలన్నా, ప్రతి తహసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు పొందవచ్చునని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అవేస్ చిస్తి, అదనపు జిల్లా కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి, భువనగిరి ఆర్ డి ఓ కృష్ణారెడ్డి, తహసిల్దార్ అంజిరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, శెట్టి వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, ఉపాధ్యక్షులు పోకల యాదగిరి, మైనార్టీ నాయకులు మజహర్, ఆబేద్‌అలీ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రకృతి కరుణించింది.. ఈ సీజన్ లోను మంచి ఫలితాలు సాధిస్తాం



**వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**రైతులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి, రైతు భరోసా అందించాము**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఈ సీజన్లోనూ ప్రకృతి మన రాష్ట్రంపై కరుణ చూపించింది.. గత సీజన్ మాదిరిగానే పెద్ద ఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు జమ చేశాం, సీజన్ ప్రారంభంలో వర్షాలు కాస్త నెమ్మదించిన ప్రస్తుతం విస్తృతంగా వర్షపాతం నమోదవుతుంది, రైతులు పంటల పరంగా ఇబ్బంది లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల గారు యూరియా కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం మూలంగా క్రమంగా ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్లు జిల్లాల్లో జాగ్రత్తగా సమన్వయం చేసుకుంటే యూరియా సమస్యను అధిగమించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నాయి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు మండలాల వారిగా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. 10 సంవత్సరాలుగా పంపిణీకి నోచుకోని రేషన్ కార్డులు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండడంతో సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందుతున్నాయని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సందర్శించి, హెచ్ ఓ డి లకు టార్గెట్లు ఫిక్స్ చేస్తే సీజనల్ వ్యాధులను అధిగమిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నాగార్జునసాగర్ కు వరద నీరు చేరుతుంది, నాగార్జునసాగర్ కు పైన ఉన్న ప్రాజెక్టులన్ని నిండుగా ఉన్నాయని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పుడు కూడా జూలై చివర్లోనే నీటి ప్రవాహాలు కనిపిస్తాయి అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఆకాంక్షల మేరకు అధికారులు దృష్టి పెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# బిసి రిజర్వేషన్ల తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం

**ఆర్డినెన్స్ ద్వారా బిసి రిజర్వేషన్లు పెంపు అభినందనీయం**

**ఆగస్టు 7న గోవాలో ఓబిసి జాతీయ మహాసభ**

**ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి**

**బీ సి టి యు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిసి రిజర్వేషన్ల తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని, ఆర్డినెన్స్ ద్వారా బిసి రిజర్వేషన్లు పెంపు అభినందనీయమని బీ సి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్ లో గల బిసిటియు ఆఫీస్ లో బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి బీసీ లకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఇది గల్లీ నుంచి ఢిల్లీ వరకు బిసి ల పోరాట ఫలితం, బిసి ల విజయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఫలితమన్నారు. ఆగస్టు 7న గోవాలో 10 వేల మంది బిసి ప్రతినిధులతో ఓబిసి మహా సభ నిర్వహిస్తున్నారని, దీనికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బిసి లు పెద్ద ఎత్తున పాల్గొంటారని, మన జిల్లా నుండి కూడా అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు సభకు హాజరవ్వాలన్నారు. ఉపాధ్యాయులు పదవీ విరమణ చెందడం వలన అనేక గజిటెడ్ ఉపాధ్యాయ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీలు ఉన్నందున వెంటనే ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. బిసిలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని, క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షులు యు. విజయ్ కుమార్, సుమన్ తదితరులున్నారు.

# గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదు చామల

**తెలంగాణ ఉద్యమంలో గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాత్ర తెలుసుకొని మాట్లాడాలి : చేన్నబోయిన సైదులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిపై విమర్శలు చేసే స్థాయి నీది కాదని బీఆర్ఎస్ నాయకుడు చేన్నబోయిన సైదులు విమర్శించారు. నాగారం మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగదీశ్ రెడ్డి 2001లోనే టీఆర్ఎస్‌లో చేరారని, ఉద్యమానికి గళం కలిపిన వారిలో ముందు వరుసలో నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి కేసీఆర్ వెంట నడిచారని, రాష్ట్ర ఆవిర్భావం వరకు పోరాటాలకు పాల్పడ్డారని వివరించారు. 2004లో సిద్దిపేట ఉపఎన్నికల్లో హరీష్ రావు గెలుపుకు ఇంచార్జిగా వ్యవహరించారు. 2002లో మహబూబ్‌నగర్ నుంచి ఆర్డీఎస్ వరకు 45 రోజులు చేపట్టిన జలయాత్రకు బాధ్యత వహించారు. నల్గొండ జిల్లా ఇంచార్జిగా ఉండి తెలంగాణ సెంటిమెంట్ బలోపేతానికి పనిచేశారని చెప్పారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కీలక భాద్యతలు నిర్వర్తించారని, శాసనసభలో తెలంగాణ వాదన గట్టిగా వినిపించారని చెప్పారు. కాళేశ్వరం నీటిని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాలకూ తీసుకువచ్చిన ఘనత జగదీశ్ రెడ్డిదేనన్నారు. దీంతో 2.58 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని, 550 చెరువులు నిండే పరిస్థితి వచ్చిందన్నారు. ఇది భూగర్భ జలాల పెంపుకు దోహదపడిందన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా పునరుత్పాదక ఇంధన రంగాన్ని ప్రోత్సహించారని, 76 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరైనట్టు తెలిపారు. “అలాంటి నాయకుడిని విమర్శించే స్థాయిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి లేరు” అని ఫైర్ అయ్యారు.



# ఘనంగా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడి 83వ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలు బాన్సువాడలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈసందర్భంగా వివిధ రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఆయనసేవలనుస్మరించుకున్నారు. ఈ సందర్భంగాఆగ్రోఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, జాతీయ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షపదవినిఅధిరోహించడం అనేది మామూలు విషయం కాదు. ఇదిఎంతోసాధన,పట్టుదల, ప్రజాప్రేమకు నిదర్శనం. ఖర్గే ఒక అణగారిన వర్గానికి చెందినవారు కావడం,ఆయనఎదుగుదలవెనుక కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంతో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూనే ఉంది”అని పేర్కొన్నారు. అధ్యక్షుడుఖర్గేకిపుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యకర్తలు కేక్ కట్ చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం, కార్యక్రమాలు జరిపారు. పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిపై నడిచి పార్టీ బలోపేతానికి ఖర్గే నాయకత్వం లో కృషి చేయాలని నాయకులకుఆయనపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ , ఏర్వాల కృష్ణా రెడ్డి,జంగం గంగాధర్, గుడాల నగేష్ , నార్ల సూరి ,ఎజాజ్, పిట్ల శ్రీధర్,మోహన్నాయక్,గోపాల్ రెడ్డి,వాహబ్,బాబా , అజీమ్ , కొట్టంగంగాధర్ ,పిట్లశ్రీధర్ ,మోహన్ నాయక్ అలిమొద్దీన్, నందు సెట్ , డైరెక్టర్ సాయి లు , గౌస్ , ఇలియాస్ ,తదితర నాయకులూ, పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులకు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దేవి సింగ్ నాయక్, రైల్వే లచ్చు నాయక్ లునూతనంగా ఎన్నికైన ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సురేందర్ నాయక్ ను ,గాంధారి మండల అధ్యక్షులు బొట్టు మోతిరాం నాయక్, జనరల్ సెక్రటరీ దశరథ్ నాయక్ ,క్యాషియర్ సర్దార్ నాయక్ , అధ్యక్షులు జగ్మాల్ నాయక్ ,జాయింట్ సెక్రటరీ రాందాస్ నాయక్ ,దేవల నాయక్‌హొఉపాధ్యక్షులు ప్రకాష్ నాయక్,లను ఘనంగా సన్మానించిన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దేవి సింగ్ నాయక్, మరియు రైల్వే లచ్చు నాయక్‌హొఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవ సంఘం గాంధారి మండల నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత చెక్కుల పంపిణీ

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క**



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో, దళిత బంధు పథకంలో భాగంగా 214 మంది లబ్ధిదారులకు రెండో విడతగా రూ. 4 కోట్లు 63 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చెక్కుల పంపిణీ అనంతరం, ఖమ్మం జిల్లా, చింతకాని మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ట్రాక్టర్లు, కార్లు, మినీ ట్రక్కులు తదితర ఉపాధి పరికరాలను అందజేశారు. ఇది లబ్ధిదారుల ఆర్థిక స్వావలంబనకు దోహదపడనుందని నాయకులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలోతాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ,ఎండిఓ చుంచు శ్రీనివాసరావు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సోయం రఘు, ఇతర శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్‌కు ఫిట్స్..

**పూల దుకాణం పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు.. తప్పిన పెను ప్రమాదం..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలో పెను ప్రమాదం తప్పింది . సంగారెడ్డి నుంచి బోధన్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పూల దుకాణంలోకి దూసుకుపోయింది, డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో, ఈ ఘటన చోటు చేసుకుంటున్నట్లు సమాచారం. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం, బస్సు స్పీడ్ లేకపోవడం వల్ల, పెను ప్రమాదం నుంచి అటు ప్రయాణికులు, ఇటు ప్రజలు బయటపడ్డారు ఈ ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది,సంగారెడ్డి నుంచి బోధన్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు బాన్సువాడలోని పూల దుకాణంలోకి దూసుకెళ్లింది. డ్రైవర్కు ఫిట్స్ రావడంతో కండక్టర్ చేరుకొని బస్సును నిలిపివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో పూల దుకాణం వద్ద నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. ఎవరికి గాయాలు కాలేదు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# కాంగ్రెస్ కార్యకర్త మోయిజ్‌ను పరామర్శించిన బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్‌పల్లి



ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త మోయిజ్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ సోమవారం పరామర్శించారు. మోయిజ్ ఆరోగ్యంపై ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బండి రమేష్‌తో పాటు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, సలీం, శివచౌదరి, బాలరాజు, రమణ తదితరులున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 22-07-2025



# పెద్ద గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేయాలి

**"హాస్టల్ లేదు... చదువు భారమే! - విద్యార్థుల జీవితం కష్టాల్లో నడుస్తోంది"**

**"గిరిజన, పేద విద్యార్థుల కోసం హాస్టల్ మంజూరు చేయాలి**

**పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి దేవేందర్ డిమాండ్"**

**25 ఏళ్ల కళాశాలకు ఒక్క హాస్టల్ కూడా లేదు**

**విద్యాశాఖపై పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మండిపాటు"**

**"వసతి లేక చదువు మానేస్తున్న యువత.. ప్రభుత్వ విధానంపై ప్రశ్నలు"**

**"హాస్టల్ మంజూరు లేనిదే విద్యా సమానత అసాధ్యం.**

**పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



2001-2002 విద్యా సంవత్సరం నుంచి విద్యారంగంలో సేవలందిస్తూ వచ్చిన పెద్ద గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇప్పటి వరకూ హాస్టల్ వసతి లేకపోవడం ఎంతో నిరాశ కలిగించే విషయం. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో అధికంగా గిరిజనులు, పేదవర్గాలకు చెందినవారు ఉంటుండగా, హాస్టల్ వంటి మౌలిక వసతుల లేకపోవడం వల్ల వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తీవ్రంగా ఎత్తిచూపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ "మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పెద్ద గూడూరు మండల కేంద్రంలో నడుస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల గత దశాబ్దాలుగా స్థిరంగా పని చేస్తున్నప్పటికీ, విద్యార్థులకు కనీస వసతులు అందుబాటులో లేవు. ముఖ్యంగా హాస్టల్ వసతి లేకపోవడం వల్ల మారుమూల గ్రామాల విద్యార్థులు రోజూ కిలోమీటర్ల దూరం ప్రయాణించి తరగతులకు హాజరవుతున్న పరిస్థితి తలపెట్టదగినది కాదు," అని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 25 ఏళ్లుగా ఈ కళాశాల నడుస్తున్నా ఇప్పటికీ హాస్టల్ ఏర్పాటుకు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. మండలంలోని లోతట్టు గ్రామాలు, గిరిజన తండాల నుండి వచ్చే విద్యార్థులకు ఈ కళాశాలే ఒకే శరణ్యంగా ఉండగా, వసతి లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు చదువు మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి వస్తోందని పేర్కొన్నారు. "ఈ కాలేజీలో భౌతిక వసతులు ఉన్నాయి. పక్కాగా నిర్మిత భవనం, గ్రౌండ్, బోధన సిబ్బంది ఉన్నారు. కానీ విద్యార్థుల వసతి కోసం ఒక్క హాస్టల్ కూడా లేకపోవడం విద్యా వ్యూహంలో పెద్ద లోపమే. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు కూడా అంతగా లేవు. ఈ నేపథ్యంలో హాస్టల్ అవసరం అత్యవసరంగా మారింది," అని వివరించారు. పెద్ద గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది గిరిజన మరియు ఎస్సీ, బీసీ వర్గాలకు చెందినవారే. ఈవిధంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవారికి విద్యకు అనువైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని దేవేందర్ స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, వెంటనే హాస్టల్ మంజూరు చేయకపోతే పిడిఎస్యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో విద్యార్థుల సంఖ్యలో గణనీయంగా తగ్గుదల కనిపించడం కూడా హాస్టల్ సౌకర్యం లేకపోవడమే ప్రధాన కారణంగా దేవేందర్ అభిప్రాయపడ్డారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం గౌరవం ఇచ్చి, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చివరిగా, దేవేందర్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు: "ఇది కేవలం హాస్టల్ సమస్య కాదు. ఇది గ్రామీణ, గిరిజన యువత భవిష్యత్తు సమస్య. విద్యను అందరికి అందించాలంటే వసతుల కల్పన అవసరం. విద్యాశాఖ తక్షణమే స్పం దించి పెద్ద గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. ప్రజాపక్షపాత ప్రభుత్వం అంటే ఇలాంటి విద్యా సమస్యలపై స్పందించే ప్రభుత్వమే కావాలి."

**మాకు హాస్టల్ ఏర్పాటు చేయాలి**

**విద్యార్థుల ఆవేదన**

పెద్ద గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు హాస్టల్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. లోతట్టు గ్రామాల ప్రాంతాల నుంచి కాలేజీకి రావాల్సి వస్తున్న విద్యార్థులు బస్సు సౌకర్యం లేకపోవడంతో రోజూ పాదయాత్ర చేస్తూ చదువుకోవాల్సిన దుస్థితిలో ఉంది. విద్యార్థులు సబావత్ సంజీవ, షర్మిలలు మాట్లాడుతూ "వర్షాలు కురిసినా, వేడి పెరిగినా మేము కాలినడకన కళాశాలకు వస్తున్నాము. ఇది శారీరకంగా, మానసికంగా తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి హాస్టల్ మంజూరు చేయాలి," అని విజ్ఞప్తి చేశారు. విద్య అనేది మాకు హక్కు... ఆ హక్కుకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా వారు గుర్తుచేశారు.

## మేడిపల్లిలో రేషన్ కార్డు పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడిపల్లి గ్రామంలో కొత్తగా 23 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంజే కిషన్, బస్సి పోతున్న, ఎండి అక్బర్, సాయిలు, మహబూబ్, ఎండి మైనుద్దీన్, అబ్దుల్ నబి, కురుమ బాబు, పిట్ల తిరుపతి, వెంకట్రావు, బిచ్చం నాయక్, షాబుద్దీన్, రాజా గౌడ్ నారా గౌడ్, పిట్ల శ్రీనివాస్, శంకర్,రాములు, అమీరుద్దీన్, దుర్గా ప్రసాద్, గ్రామ అధ్యక్షులు సురేష్, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గౌరారం లో నూతన రేషన్ కార్డు పంపిణి

**కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు లక్ష్మణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టినటువంటి నూతన రేషన్ కార్డుల పంపిణీ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు ఎం లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ నూతన రేషన్ కార్డు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సంగమేష్, గాజుల రాములు , కాశీరాం,ఆంజనేయులు, హైమద్ బాబా, గ్రామస్తులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు పంపిణీ

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు అయిన తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సుమారు 105 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పిట్ల సాయి బాబా, మాజీ ఉపసర్పంచ్ ఇంద్ర గౌడ్, యూత్ అధ్యక్షులు ప్రకాష్, బీసీ సెల్ అధ్యక్ష ులు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు యాసిక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దార్ సింగ్, గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని మొండి సడక్ నర్సాపూర్‌లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మో హన్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 25 మందికి లబ్ధిదా రులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహబూబ్, వడ్ల నారాయణ, డాక్టర్ చందు, గాంధారి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్ రాథోడ్, నాసర్, నరేష్, ధన్ సింగ్ ధనరాజ్, కాశీరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని నేరల్ తాండ గ్రామపంచాయతీలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద చందా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ దశరథ్ నాయక్, గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్,గ్రామ సెక్రెటరీ అజయ్, బిచ్చం నాయక్, గ్రామ యూత్ అధ్యక్షుడు బంతియా, హీరలాల్, గ్రామ కారోబార్ పెంట్యా, గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మరో నంగరా జాగో లాభానా

**లాబానా సమాజ్ 'ఛలో ఢిల్లీ'**

**లాభానా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

'ఛలో ఢిల్లీ' ఉద్యమానికి మరో నంగారా జాగో లాభానా నినాదం తో లాబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ఈ ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో భాగంగా భారీ సంఖ్యలో ప్రజలు ఢిల్లీలో గుమిగూడాలని ఆయన కోరారు. లాబానా సమాజ్ నాయకులు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్‌ల సహకారంతో పాటు జహీరాబాద్ లోక్‌సభ ఎంపీ సురేష్ శెట్కార్, మాజీ ఎంపీ బీబీ పాటిల్ అనుమతితో పాలక, ప్రతిపక్ష ఎంపీలను కలవనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీలకు వినతిపత్రం అందజేయాలని వారు తెలిపారు. "మతురా"పై స్పష్టత: "మతురా" అనేది కేవలం ప్రాంతం మాత్రమేనని, కులం కాదని, లాబానా వర్గం అసలు గిరిజనులే అని తాన్ సింగ్ నాయక్ స్పష్టం చేశారు. తెలంగాణలో లాబానా వర్గాన్ని కాయితీ, జుట్టు, కొప్పు వంటి అనేక పేర్లతో పిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. "మారో నంగారా, జాగో లాబానా, ఛలో ఢిల్లీ" తాన్ సింగ్ నాయక్ "మారో నంగారా, జాగో లాబానా" (నంగరా మోగించండి, లాబానా మేల్కొనండి) నినాదముతో ఢిల్లీలో తమ ఐక్యతను చాటాలని ప్రజలను కోరారు. నాయక్, కారోభారీ, సర్పంచ్, ఎంపిటీసీ, ఎంపిపీ, జెడ్పీటీసీ, యువతతో సహా అందరూ ఐక్యంగా ప్రతి తాండా నుండి ముగ్గురు ప్రతినిధులు ఢిల్లీకి బయలుదేరాలని ఆయన పిలుపునిచ్చారు. కిచడా మాస్, అమావాస్య వేడుకలు పూర్తయిన తర్వాత మరుసటి రోజు ఢిల్లీకి ప్రయాణం ప్రారంభించనున్నట్లు లాబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ తెలిపారు.



## హలో లంబాడా! చలో గాంధారి!

**జూలై 27 లంబాడి హక్కుల పోరాట సమితి భారీ సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 2025 జూలై 27వ తేదీన గాంధారిలో భారీ గిరిజన గర్జన సభ నిర్వహించబడుతుంది. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు సభావత్ రాంబాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్ గారి ఆదేశాల మేరకు ఈ సభను విజయవంతం చేయలని యువజన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ మోతిలాల్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ మోతిలాల్ మాట్లాడుతూ, సభ యొక్క ప్రధాన అజెండా అంశాలను వివరించారు. ముఖ్యంగా, గోర్ ధర్మ సమాజ్ పరిరక్షణ, రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్ బోలి భాషను చేర్చాలని డిమాండ్, పోడు భూములు, అసైన్డ్ ల్యాండ్ సమస్యల పరిష్కారం, మరియు గిరిజనులకు వచ్చే సబ్సిడీల వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న లంబాడి ప్రజలందరూ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ధరావత్ మోతిలాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బద్రి నాయక్, యువజన జిల్లా అధ్యక్షులు ప్రేమ్ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, టౌన్ అధ్యక్షులు మోహన్ నాయక్, విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రకాష్ నాయక్, ప్రధాన కార్యదర్శి దేవ్ సింగ్, ఏఐబీఎస్ఎస్ మండల అధ్యక్షులు సకారం నాయక్, జెంద్రాల్ సెక్రటరీ ప్రేమ్ నాయక్, గబ్బర్ సింగ్, సవాయిరామ్, లచ్చిరాం, శ్రీను, శ్రవణ్, ఇందల్ తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి కొత్త రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)..

చెరువులు, కుంటల నీటిని జాగ్రత్తగా ఒడిసిపట్టుకోవాలని సూచించారు. నీటి నిల్వలను అంచనా వేసుకుని వర్షాలనుగుణంగా వినియోగ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అలాగే చెరువులు, కుంటలు, కాల్వలకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైనందనీ, త్వరలోనే నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తామని అన్నారు. గతేడాది రికార్డు స్థాయిలో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలనీ, రోజు వారీగా ఏం పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీతక్క, సీంఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉ

## గాంధారిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**పేదలకు వరం అంటున్న కాంగ్రెస్ నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు,గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ముఖ్య అతిథి తహసీల్దార్ రేణుక చౌహన్**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ రేణుక చౌహన్ హాజరై, గాంధారి గ్రామంలోని లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, కొత్త రేషన్ కార్డులు పేద ప్రజలకు వరం లాంటివని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాజు, గాంధారి సొసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, రాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (22-07-2025)1_times of varha main (13-2).qxd 7/22/2025 6:20 AM Page 7



# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత



(మొదటి పేజీ తరువాయి)..

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ8 స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో, టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, రావినూతల సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లల మరి నాగేశ్వరరావు,తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రమాదేవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, నవీన్ కుమార్, మైథిలి, ఎంపీడీవో వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ప్రజలు ఆనందోత్సహాలతో, ఆరోగ్యంగా, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి

### ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రతిమ రాజ్

### ప్రెస్టేజ్ ఆసుపత్రిలో ఘనంగా బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రజలు ఆనందోత్సహాలతో, సంపూర్ణ ఆరోగ్యంగా, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రతిమ రాజ్ అన్నారు.నిజామాబాద్ జిల్లా సంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబించేది బోనాలు అని ప్రెస్టేజ్ ఆసుపత్రి ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యురాలు డాక్టర్ ప్రతిమా రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పులతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆడపడుచులకు తాంబూళం అందజేసి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని, అమ్మవారి దయ వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా చూడాలని కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించామన్నారు. దేశ రైతులు, సైనికులతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అందులో మనం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ మహమ్మద్ కైఫ్, మహిమూద్, ఇన్చార్జిలు షేక్ మోయిన్, కాశిఫ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంజర రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / మోపాల్



మోపాల్ మండలం కంజర గ్రామంలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ /కళాశాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని విభాగాలను తిరుగుతూ, నిశితంగా పరిశీలించారు. కిచెన్, డార్మెటరీ, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ లలో వసతులను పరిశీలన జరిపారు. విద్యార్థినుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె ఇత్యాది సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య స్థితిగతులు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా..? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా..? అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాల /కళాశాల తరగతి గదులు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# 25 నుంచి అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డులు పంపిణీ

### యూరియా పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డుల పంపిణీ, సాగునీటి వనరులు, ఎరువుల పంపిణీ పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని సీఎం వెల్లడించారు. గతంలో రేషన్ షాపులు, నిత్యావసర సరుకులపై ప్రజల్లో అంతగా ఆసక్తి ఉండేది కాదని అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25 నుంచి వచ్చే నెల ఆగస్టు 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. ప్రతీ జిల్లాలో ప్రణాళికాబద్ధంగా రేషన్ కార్డులు పంపిణీ అయ్యేలా కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలన్నారు. జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 21 శాతం వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. గత సీజన్ లో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని, ఈసారి కూడా రైతులకు సాగునీరు ఇతర సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నిజానికి రాష్ట్రంలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. అయితే యూరియా నిల్వలను ఇతర వ్యాపార అవసరాలకు మళ్లించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియాను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని అన్నారు. రైతుల ప్రయోజనాల కంటే తమ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని సీఎం స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేకానంద, దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ (సీతక్క), వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వర్షాకాలం అయినందున జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని, వాతావరణ సూచనలకు అనుగుణంగా జిల్లాలలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జిల్లాలలో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటికి సంబంధించి నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. యూరియా కావలసినంత అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, రైతు సంక్షేమమే అన్నిటికన్నా ముఖ్యమన్నారు. జూలై 25 నుండి వచ్చే నెల ఆగష్టు 10 వరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, శాసన సభ్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని, జిల్లా కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ప్రజా సంక్షేమ చర్యలకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 2025-26 కార్యవర్గం

### అధ్యక్ష కార్యదర్శులుగా శ్యాంసుందర్ అగర్వాల్, గోవింద్ ఝువర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ 2025 - 26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ సందర్భంగా రోటరీ సర్వీస్ ట్రస్ట్ లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా శ్యాంసుందర్ అగర్వాల్, కార్యదర్శి గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు, సహాయ కార్యదర్శి భరత్ పటేల్, ఉపాధ్యక్షులుగా రేకులపల్లి గంగారెడ్డి, బాబురావు, సర్జన్ ఎట్ ఆర్మ్స్ మోటూరి మురళి, డాక్టర్ నవీన్ మాలు, క్లబ్ ట్రైనర్ ఆకుల అశోక్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జ్ఞాన ప్రకాష్ డైరెక్టర్లుగా సతీష్ షా, రాజు సుబేదార్, శ్రీనివాసరావు, పవన్ పాండే, దర్శన్ సింగ్ సోఖీ, కమల్ ఇనానీ, అడ్వైజర్లుగా పి డి జి ధాత్రిక గౌతమ్, సురేందర్, నరసింహారెడ్డి, ఇంగూ రాజేశ్వర్, హరి ప్రసాద్, జగదీశ్వర్ రావు ఉన్నారు.

# ఉపాధ్యాయులపై ఆన్‌లైన్ పనుల భారం తగ్గించాలి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఉపాధ్యాయుల పై ఆన్ లైన్ పనుల భారం తగ్గించాలని ఉపాధ్యాయ సంఘం తపస్ డిమాండ్ చేసింది. సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బోధన్ మండల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తపస్ సీనియర్ నాయకులు కర్నె శంకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులపై విద్యాశాఖ మోపుతున్న ఆన్లైన్ పనుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.బోధనా పనులకు మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. బోధనేతర పనులను ఉపాధ్యాయులకు కాకుండా ఇతర సిబ్బందితో పూర్తిచేయించుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న పిఆర్ సి, డి.ఏ బకాయిలన్నీ చెల్లించాలన్నారు.ఎస్. జి. టి లకు ప్రమోషన్ విషయంలో తగు న్యాయం చేయాలన్నారు.ఈ సమావేశంలో బోధన్ మండల అధ్యక్షులు సుంకిని సంజీవ్, కార్యదర్శి కావల్ల సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల నగేష్,భూతం బ్రహ్మం, లోగం శంకర్, బండారి శివశంకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడరేటర్ రూబెన్ మార్క్ కు శుభాకాంక్షలు తెలిపిన ఈసీ మెంబర్ పాల్ విలియమ్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మోడరేటర్ గా నూతనంగా ఎన్నికైన ద మోస్ట్ రెవరెండ్ డాక్టర్ కే. రూబెన్ మార్క్ కు సి ఎస్ ఐ మెదక్ డయాసిస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ జవాజి పాల్ విలియమ్స్ ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నైలో దక్షిణ భారతదేశంలోని మోడరేటర్ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం కరీంనగర్ డయాసిస్ బిషప్ గా ఉన్న రూబెన్ మార్క్ మెదక్ డయాసిస్ కు సైతం ఆయన ఇన్చార్జ్ బిషప్ గా నూ వ్యవహరిస్తున్నారు. ఆయన మోడరేటర్ గా ఎన్నిక కావడం పట్ల పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు నింపి నీటిని విడుదల చేయాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట,జూలై21,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సరైన వర్షాలు లేక వరి నాట్లు వేయక చెరువులు కుంటల్లో నీరు లేక గ్రౌండ్ వాటర్ లేక బోర్లు, బావులు నీటిలోభ్యత వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రైతులను పట్టించుకునే ఆలోచన చేయకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులు సకాలంలో వరి నాట్లు వేసుకునే విధంగా దేవాదుల ప్రాజెక్టు కెనాల్ల ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కోసం వినతి పత్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యేలకు రైతుల పరిస్థితి కనబడడం లేదా అని ప్రశ్నించారు. క్రికెట్ స్టేడియాలు నిర్మిస్తే దాని ద్వారా కమిషన్లు వస్తాయి కానీ రైతులకు కెనాల్ ద్వారా నీటిని అందించడం ద్వారా ఎటువంటి కమిషన్లు రావని, అందుకనే రైతులను పట్టించుకోకుండా తమ జేబులు నింపుకునే ప్రాజెక్టుల కోసం ఎమ్మెల్యేలు తహ తహ లాడుతున్నారు. తప్ప కెనాల్ ద్వారా నీటిని అందించడం ద్వారా రైతులు వ్యవసాయం మీద ఆధారపడ్డ ఎంతోమంది కూలీలు వ్యవసాయ అనుసంధాన రంగాల వారికి ఉపయోగంగా ఉండే వాటి గురించి ఆలోచించకపోవడం చాలా విడ్డూరం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కళ్ళు తెరిచి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని అందించకపోతే రైతుల కోసం టెంట్లు వేసి నిరాహార దీక్షలు చేయాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోవు వారంలోపు దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్న చెరువులన్నింటిని నింపకపోతే రైతుల కోసం రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అదే విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా సమాధానం తమ ఓటు ద్వారా చెప్పాలని ప్రజలకు, రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

TIMES OF VARTHA (22-07-2025)1_times of varha main (13-2).qxd 7/22/2025 6:20 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఎమ్మెల్యేను కలవకుండా ప్రజల దారి మూస్తున్న

# జరుగు జరుగు నేతలు!

- నాలుగు దశాబ్దాల అనంతరం భువనగిరిపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడించిన కుంభం
- నియోజకవర్గంలో రాజకీయ శక్తిగా ఎదుగుతున్న కుంభం
- అభివృద్ధి పనులు, శంకుస్థాపనలతో ఊరురా అలుపెరుగని పర్యటనలు
- ఎమ్మెల్యేను ప్రజలతో నేరుగా కనెక్ట్ కాకుండా పట్టణలలో.. గ్రామాలలో, మండలాలలో జరుగు.. జరుగు నేతలే?
- పొగిడే నేతలను కట్టడి చేయకుంటే కుంభం రాజకీయ ప్రయాణంలో సవాళ్లే ?
- బిజెపి భావజాలం కలిగిన కాంగ్రెస్ నేతల చోరవతో ఎమ్మెల్యేను తప్పుదారి పట్టించి బిజెపి కౌన్సిలర్‌ను వైస్ చైర్మన్ చేసి చరిత్ర సృష్టించారు
- సీనియర్ల సహకారంతో బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్ట చేయాలి
- "మెరిచేటివన్ని" బంగారం కాదని గ్రహించి 2018 ఎన్నికల్లో విజయం సాధించేందుకు పునాదులు వేయాలి!







**టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి**

భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం, బిఆర్ ఎస్ అభ్యర్థుల నుండి ఎదురైన ఓటమి సంకెళ్లను తెంచుకొని 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి 26,201 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు. 1983 నుండి భువనగిరి నియోజకవర్గం నుండి తన అభ్యర్థిని గెలిపించుకోలేని స్థితిలో కాంగ్రెస్ నాయకత్వం ఉండిపోయిన విషయం తెలిసిందే. ఈ విషమ పరిస్థితులలో వలిగొండకు చెందిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గతంలో బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అయినప్పటికీ ఇతరేతర నాయకుల్లా కాకుండా నియోజకవర్గానికే అట్టిపెట్టుకొని కాంగ్రెస్ క్యాడర్ తో మమేకమౌతూ వ్యూహాత్మకంగా 2023 సంవత్సరంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి విజయం సాధించారు. కొన్ని నాటకీయ పరిణామాల ద్వారా కుంభం బి.ఆర్.ఎస్ పార్టీలో చేరినప్పటికీ, వెనువెంటనే కాంగ్రెస్‌లో చేసి బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డిపై ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించిన రాజకీయ ప్రయాణంలో సవాళ్లను ఎదుర్కొంటూ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు, శంకుస్థాపనలో సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ కోసం ప్రభుత్వం నుండి కోట్లది రూపాయలు నిధులను ప్రభుత్వం నుండి సమకూర్చుకుంటూ చురుకుగా వ్యవహరిస్తూ ప్రజాధరణ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండలాల్లోని గ్రామీణ ప్రజలతో, పట్టణాల్లోని ప్రజలతో నేరుగా కనెక్ట్ కాకుండా, కాంగ్రెస్ సీనియర్ నాయకులను దూరం చేస్తూ, సొంత పార్టీకి చెందిన కొందరు తామే ప్రజాదరణ కలిగిన నాయకులమంటూ **జరుగు.. జరుగు నేతలు** ఎమ్మెల్యే ప్రతిష్టను స్లో పాయిజన్‌లా పరిస్థితులను సృష్టించడమే గాక వారికి వారే ఎమ్మెల్యేను సంతోష్ పెట్టేందుకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిందాబాద్ అంటూ **జరుగు.. జరుగు నేతలే** ఆకాశం దద్దరిల్లే విధంగా నినాదాలు ఇస్తూ ఎమ్మెల్యేకు కలవటానికి వచ్చిన ప్రజలను నిరుత్సాహానికి గురి చేస్తున్నట్లు రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. నాడు కాంగ్రెస్ అభ్యర్థి కుంభం విజయం కోసం నియోజకవర్గంలోని బీసీలు, ఎస్సీలు, గంప గుత్తగా ముస్లిం మైనార్టీలు, రైతు సంఘాలు, బిఆర్ఎస్ పట్ల ప్రజల్లో నెలకొని ఉన్న అసంతృప్తి ఓటర్ల తో పాటు ఇతరేతర కారణాలతో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘన విజయానికి దోహదపడ్డారు. అంతే గాక 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు కొందరు నాయకులు టిఆర్ఎస్ అభ్యర్థినుండి లోపాయికారిగా చేతులు కలిపి, పైపైకి కాంగ్రెస్ అభ్యర్థి కోసం ప్రచారం చేస్తూ గుంపు మేస్త్రీలుగా చేలామణి అయ్యారు. అంతేగాక 23 గ్రామాల ట్రిబుల్ ఆర్ బాధితులు కుంభంకు ఏకపక్షంగా ఓట్లు వేయడం గమనార్వం.

అయినప్పటికీ అతను తనదైన శైలితో శైలిలో తన వ్యక్తుల ద్వారా ఓటర్లను కలుస్తూ ప్రత్యర్థి ఎత్తులను చిత్తు చేశారు. ఎందుకంటే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఒక రియల్ ఎస్టేట్ డెవలపర్‌గా, బిల్డర్ గా అపార అనుభవం కలిగి ఉన్న వ్యాపారవేత్త కావడంతో విజయం సాధించిన అనంతరం కాంగ్రెస్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి దృష్టి సారిస్తూ ముందుకు సాగిపోతున్నారు. అంతేగాక ఒక శక్తివంతుడైన నాయకుడిగా కుంభం ఎదగకుండా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్‌లో అపార అనుభవం కలిగిన సీనియర్లను ఎమ్మెల్యే తో కలవకుండా అతని చుట్టూ చేరిన క్యాడర్ లేని నాయకుల చెప్పుడు మాటలతో వారు ఎమ్మెల్యేకు దూరమౌతున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మండలాలలో అధికార దర్పణం కోసం బిజెపి, టిఆర్ఎస్‌లో కొనసాగిన నేతలు కాంగ్రెస్‌లో చేరి అసలైన కాంగ్రెస్ భావజాలం కలిగిన సీనియర్ నేతలను కూడా దూరం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా రెండు పర్యాయాలు భువనగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించిన పైళ్ల శేఖర్ రెడ్డి ప్రతిష్ఠ గణనీయంగా దిగజారి పోతున్న సందర్భాలలో, ఎమ్మెల్యే ప్రతిష్ట పెంచేందుకు సొంతంగా నాలుగు కాసులు ఖర్చు పెట్టి క్యాడర్‌ను సమకూర్చలేని పెయిడ్ నాయకుల తీరును కుంభం అనిల్ కుమార్ రెడ్డి అంతరంగికుల ద్వారా సర్వే చేయించుకుంటూ, వారి ప్రతి కదలికను గమనిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక కాంగ్రెస్‌ని బూత్ స్థాయి నుండి మండల స్థాయి, పట్టణ స్థాయి వరకు బలోపేతం చేసేందుకు కృషి చేయకుండా కేవలం ఎంఎల్ఏ చుట్టు చేరి వారికి వారే స్లోగన్ ఇస్తూ పక్కదారి పట్టిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక కుంభం విజయం సాధించేనాటి కె ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌తో కోమటిరెడ్డి బ్రదర్స్ కు మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో కొందరు నేతలు రాత్రికి రాత్రి వారికి కలిసి, ఉదయం ఏమి తెలియనట్టు అనిల్ కుమార్ రెడ్డి భజన చేయడం పరిపాటిగా మారిద్దని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. అంతేగాక మరోవైపు అంతర్గతంగా బిజెపితో ఇతరేతర సంబంధాలు కలిగి ఉండటంతో కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారితో అంతర్గతంగా, రాజకీయంగా పలు సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని సేఫాలోజిస్టు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ప్రస్తుతం ఎమ్మెల్యే చుట్టూ ఉన్న భజన పరులందరూ రాజకీయ వ్యూహాలలో, ఎత్తుగడలలో అనుభవం లేని వారు కావడం, కేవలం వారి స్వంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మనుషులం అని చెప్పుకుంటూ, ఆర్థిక స్వలంబన కోసమే పాటుపడుతున్నారు తప్ప ఎమ్మెల్యే ప్రతిష్ట పెంచేందుకు గాని, పార్టీని బూత్ స్థాయి నుండి ప్రతిష్ట పరిచేందుకు ఎటువంటి కృషి చేయడం లేదని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా పార్టీని గాడిన పెట్టి ఏకతాటిపై నడిపించాల్సిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి నియామకంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎమ్మెల్యేకు తెలియకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎఐసిసి నుండి వారి నియామక పత్రాలను తీసుకురావటం, తదనంతరం ఆయన కూడా పార్టీని పట్టించుకోకుండా పైపై మెరుగుల తరహాలో కాలం గడిపిన సంగతి తెలిసిందే. అంతేగాక అసెంబ్లీ ఎన్నికల్లో కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తనయురాలు తండ్రి విజయం కోసం రాజకీయ వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఉన్న క్యాడర్, వారి వారి ప్రాంతాల్లో తామే తోపు నాయకుల మని చెప్పుకున్న నాయకుల మాటలు విని సీనియర్ నేతలను ఎమ్మెల్యే నుండి దూరం చేసే ప్రయత్నాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనదైన స్థాయిలో గ్రామ, మండల స్థాయిలో పట్టణ స్థాయిలో కలిగి ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులతో మమేకమై బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తే 2018లో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కుంభం మరోమారు అఖండ మెజార్టీతో అఖండ విజయం సాధించే ఆస్కారాలు మెండుగా కనిపిస్తున్నాయి. అంతేగాక **జరుగు జరుగు నాయకులు**, భట్టరాజుల్లా వ్యవహరించే వారి చెప్పుడు మాటల్లో ఉన్న నిఘూడత్వాన్ని గ్రహించి క్యాడర్,ఫాల్లో అప్ కలిగి ఉండిన పార్టీ శ్రేయోభిలాషులైన సీనియర్ల సలహాలు తీసుకుంటూ శత్రువు+శత్రువు=మిత్రుడు. శత్రువు+మిత్రుడు = మిత్రుడు, అన్న చానిక్యుడి రాజనీతి కనుగుణంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తూ భువనగిరి నియోజకవర్గంలో ప్రజా నాయకుడిగా ఎదగాలని రాజకీయం విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే చుట్టూ ఉన్న ఒక నేతలు చేసే పనులను మద్దతు పలకకుండా వారిని కట్టడి చేసినప్పుడే ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డికి మంచి పేరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

### 2031 నాటికి డీ లిమిటేషన్ ప్రక్రియ ఈ దశలో నియోజకవర్గ మార్పులు అనిశ్చితం

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చుట్టూ రాజకీయ అనుభవం లేని నాయకులు చెప్పే మాటలలో స్పష్టత లేదు. సెఫాలి జిస్టులు చెబుతున్న ప్రకారం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 82, 170 ప్రకారం భారతదేశంలోని ప్రతి జనాభా కుల గణన తరువాత లోకసభ, శాసనసభ నియోజకవర్గాల సీట్ల సంఖ్య, సరిహద్దుల పునర్వి భజన చేయడం జరుగుతుంది. 1976లో 42వ సవరణ చట్టం, 2001లో 84వ సవరణ చట్టం ద్వారా 1971 జనాభా గణన ఆధారంగా సీట్ల సంఖ్యను 2026 వరకు స్తంభింపజేశారు. జనాభా నియంత్రణ విధానాలను ప్రోత్సహించడానికి 2026 తర్వాత మొదటి జనగణన (సాధారణంగా 2031) ఆధారంగా డీ లిమిటేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఈ ప్రక్రియలో నియోజకవర్గాల సరిహద్దులను ఎలక్షన్ కమిషన్ మార్చవచ్చు, సీట్ల సంఖ్య తగ్గవచ్చు రిజర్వ్ (ఎస్‌సి ,ఎస్ టి) సీట్లు కూడా పునర్విభజన లో ప్రభుత్వం చేయవచ్చు. ఈ నేపద్యంలో భువనగిరి నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న విషయం తెలిసిందే. 2026 లో జరిగే జనాభా జనగణన ఆధారంగా సరి హద్దులు, మారడమే గాక సీట్ల స్వభావం అనగా జనరల్/రిజర్వ్ స్థానాలను ప్రభుత్వం మార్చవచ్చు. ఈ దశలో నియోజకవర్గాల మార్పు అనిశ్చితంగా ఉంటుందని సెఫాలిజిస్టుల అభిప్రాయం.

# కళ్లున్న కబోదుల్లా బీఆర్ఎస్ నాయకుల ప్రకటనలు

- నీళ్లు లేకుండానే చరిత్రలో ఏనాడు లేని విధంగా రికార్డు స్థాయి పంటలు పండాయా..?
- బురద జల్లే ప్రయత్నంలో వాస్తవాలను మరిచి ప్రకటనలు
- అవగాహన లేనిది బీఆర్ఎస్ నేతలు, నాయకులకు నియోజకవర్గంలో జరుగుతున్న సాగు క్షేత్రస్థాయిలో కి వెళ్లి చూడండి
- నాలుగు గోడల మధ్య ప్రకటనలతో ఫలితం శూన్యం
- బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే రండి పంటల సాగును దగ్గరుండి చూపిస్తాం...
- దయాకర్ రావు కుటిల రాజకీయాలు వర్ధన్నపేట లో చెల్లవు
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్

**వర్ధన్నపేట,జూలై21,టైమ్స్ ఆఫ్ వార్త:**

వర్షాకాలం సమయంలో వర్షాలు కాస్త ఆలస్యంగా కురుస్తున్నప్పటికి రైతులు ఏ మాత్రం ధైర్యం కోల్పోకుండా ప్రజా ప్రభుత్వంపై నమ్మకం తో పంటల సాగులో జాప్యం లేకుండా ముందుకు వెళుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు ఏం చేయాలో పాలుపోక కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. గత పాలనలో కేవలం కాళేశ్వరం పేర లక్ష కోట్ల అవినీతికి పాల్పడి రైతులను, రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలో పడేసి ప్రపంచ చరిత్రలో ఏనాడు లేని విధంగా అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నేతలు రైతులపై ప్రేమ ఒలకబోయడం కేవలం ఎన్నికల్లో తమపై సానుభూతి కోసమేనని ప్రజ లు గుర్తిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అక్రమాలను సహించలేకనే రాష్ట్రంలో ప్రజాప్రభు త్వం తెచ్చుకున్న తర్వాత చరిత్రలో ఏనాడు లేని విధంగా పంటలను పండిచిన చరిత్ర మండల, నియోజకవర్గ ప్రజలకు ఉందనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. అంత గొప్ప ఇంత గొప్ప అని చెప్పిన కాళేశ్వరం కూలేశ్వరం అయినప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు అవసరమైన నీటిని కాంగ్రెస్ ప్రభుత్వం అందించి చూపించిందని సత్య నారాయణ అన్నారు. అధే విధంగా గడిచిన 20 నెలల కాలంలో దేవాదు ల నుండి మండలంలో ఒక్క చెరువు, కుంట నింపలేదని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రకటనలు శుద్ధ అబద్ధమని దీనిపై క్షేత్రస్థాయిలో తాము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు ఉన్న అవగాహన పట్ల వ్యాఖ్యలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. 3 దశాబ్దాలకు పైగా నిత్యం ప్రజలతో కలిసి ఉన్న ఆయనకు ప్రజలకు ఎప్పుడు ఏం కావాలో అవగాహన ఉందని, ప్రజలు విశ్వసించే తమ నాయకుడిగా ఎన్నుకున్నారని ఈ విషయాన్ని మరిచిపోయి ప్రజల తీర్పును తప్పుబడుతున్న బీఆర్ఎస్ నేతలకు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎద్దు సత్యనారాయణ అన్నారు. పక్క నియోజకవర్గం పాలకుర్తిలో ఘోర ఓటమి మూటగట్టుకుని అక్కడ తన ఉనికి కోల్పోయి ఏం చేయాలో దిక్కు తోచక ఎస్సీ నియోజకవర్గంలో కుటిల రాజకీయాలు చేయాలని చూస్తూ, దళిత ఎమ్మెల్యే పై గల్లీ నేతలతో వ్యాఖ్యలు చేయిస్తున్న దయాకర్ రావు కుటిల రాజకీయాలు ఇక్కడ సాగవని సత్యనారాయణ హెచ్చరించారు. దయాకర్ రావుకు ఏ మాత్రం దళితులపై గౌరవం ఉన్నా, ముందు నియోజకవర్గానికి దళితుడిని నియోజకవర్గ ఇంచార్జీగా భాద్యతలు ఇవ్వాలని అన్నారు.



దయాకర్ రావు కుటిల రాజకీయాలను బీఆర్ఎస్‌లో దళిత నేతలు గమనించాలన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో తమ ఉనికి నిరూపించుకోవాలంటే వాస్తవాల దిశగా ప్రకటనలు చేస్తే మంచిదని లేదంటే వారికి రాజకీయంగా శాశ్వత సమాధి కట్టడానికి ప్రజలు ఏ మాత్రం వెనకడుగు వేయరన్న ఈ విషయాన్ని మరింత ప్రజల్లో కి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (22-07-2025)1_times of varha main (13-2).qxd 7/22/2025 6:20 AM Page 9





# సినిమా

# ప్రభాస్ ఇంట్లో ఖరీదైన కల్పవృక్షం



సినిమాల విషయం పక్కన పెడితే లైఫ్ స్టైల్ విషయాల్లో ప్రభాస్ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తాజాగా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన కొత్త ఇంట్లో ఏర్పాటు చేసిన ఒక విలువైన చెట్టుపై ఇప్పుడు అందిరి దీష్టి పడింది. అదే కల్పవృక్షం. ఈ చెట్టు- కోసం ప్రభాస్ ఏకంగా రూ. కోటి వరకు ఖర్చు పెట్టినట్టు- సమాచారం. ఈ విషయం సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. హిందూ పురాణాలలో కల్పవృక్షంకి ఎంతో ప్రాధాన్యత ఉంది. దేవతల వనంలో ఉండే ఈ చెట్టు-, భక్తుల కోరికలు తీర్చే చెట్టు-గా చెప్పబడుతుంది. శాంతి, సంతానం, సంపద లాంటి ఆశయాల కోసం ఈ చెట్టును కొందరు గృహ ప్రవేశం సమయంలో, పూజ స్థలాల్లో లేదా ప్రత్యేకంగా ఇంటి పెరట్లో ఏర్పాటు చేస్తారు. ఈ చెట్టు వయస్సును బట్టి దాని విలువ నిర్ధారితమవుతుంది. ఇప్పుడు ప్రభాస్ కొనుగోలు చేసిన కల్పవృక్షం వయసు దాదాపు 100 ఏళ్లు. అందుకే దాని ధర ఏకంగా కోటి రూపాయలు దాటిందట. ప్రభాస్ హైదరాబాద్‌లో నిర్మిస్తున్న విలాసవంతమైన కొత్త ఇంటిలో ఈ చెట్టును ప్రత్యేకంగా దిగించి నాటించారట. ఇది కేవలం సౌందర్యాని కోసం కాదు - ఓ శుభం, శాంతిగా ఉండేందుకు ఏర్పాటు- చేసినదట. ఇంత వరకు ఈ రేంజ్‌లో ఉండే కల్పవృక్షం కేవలం ముఖేష్ అంబానీ ఇంట్లో ఉందని సమాచారం. ఇప్పుడు ప్రభాస్ కూడా అదే తరహాలో స్థిరపడినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్.



## హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి


హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.

# బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

- సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ



బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒక వేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల









వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.

## ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్లు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి.



అదేమంత పెద్ద స ఁ ష ఁ ం కాకపోయినా.. కొం త బడ్జెట్ పెరు గుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్న ట్టు- తెలుస్తోంది. అన్నీ

# టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

విద్యుత్ అధికారులు పట్టించుకోరా..?

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం తిప్పాపూర్ లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి ఆరు రోజులు గడిచిన, విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రస్తుతం నాట్లు వేసే సమయం కాబట్టి బోరు బావుల నీరే ప్రధాన వనరుగా ఉండటం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా విద్యుత్ అధికారులు స్పందించి ఎస్ఎస్39 ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేయాలని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### కొత్త ట్రాన్స్ ఫారాన్ని బిగించిన విద్యుత్అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




భిక్కనూరు మండలం తిప్పాపూర్ వ్యవసాయ బావుల వద్ద కాలిపోయిన ఎస్ ఎస్ 39 ట్రాన్స్ఫుర్ మరమ్మత్తుల విషయమై "టైమ్స్ ఆఫ్ వార్త"లో ఆదివారం వార్త ప్రచురితమైంది. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించారు. భిక్కనూరు నార్త్ఏఈ బాలాజీ ఆధ్వర్యంలో తక్షణ మరమ్మత్తు పనులు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మ్ విషయంపై రైతుల ఆవేదన వెలుగులోకి తెచ్చినందుకు "టైమ్స్ ఆఫ్ వార్త"కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## పహల్గాంపై దద్దరిల్లిన పార్లమెంట్..

పహల్గాం ఉగ్రదాడి, అందుకు దారితీసిన భద్రతా వైఫల్యం వంటి ముఖ్యమైన అంశాలు చర్చించాల్సి ఉందని లోక్‌సభలో కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు భారతదేశ గౌరవం, భారతీయ సైన్యం శౌర్యపరాక్రమాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు. బీహార్‌లో ప్రస్తుతం సాగుతున్న ఓటరు జాబితా సవరణపై కూడా ప్రభుత్వం నుంచి సమాధానాలు కావాలని ప్రతిపక్షం డిమాండు చేసింది. ఉభయ సభలు సోమవారం తీవ్ర రభసతో సాగాయి. సభలో పెద్దపెట్టున నినాదాలు చేసిన విపక్ష ఎంపీలు తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేశారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం

న్యూఢిల్లీ, జూలై 21: తన అధికారిక నివాసంలో కాలిపోయిన కరెన్సీ కట్టలు కనుగొన్న తర్వాత దుష్ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపు కోరుతూ 200 మందికిపైగా ఎంపీలు సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు నోటీసులు సమర్పించారు. దీంతో జస్టిస్ వర్మపై అభిశంసన ప్రక్రియ పార్లమెంట్‌లో ప్రారంభమైంది. రాజ్యాంగంలోని 124, 217, 218 అధికరణల కింద దాఖలు చేసిన తీర్మానానికి బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, జేడీయూ, సీపీఎంతోసహా పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల ఎంపీలు మద్దతు తెలిపారు. తీర్మానంపై సంతకాలు చేసిన వారిలో ఎంపీలు అనురాగ్ ఠాకూర్, రవి శంకర్ ప్రసాద్, రాహుల్ గాంధీ, రాజీవ్ ప్రతాప్ రూఢీ, సుప్రియా సూలే, కేసీ వేణుగోపాల్, పీపీ చౌదరి తదితరులు ఉన్నారు. రాజ్యసభలో జస్టిస్ వర్మ అభిశంసన కోరుతూ ఎంపీల నుంచి తీర్మానాన్ని రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అందుకున్నారు. దీనిపై 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. 252 మంది ఎంపీల సంతకాలతో ఇదే రకమైన నోటీసు లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించడంతో అభిశంసన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సెక్రటరీ జనరల్‌ని ఆదేశించారు.

# సినీ సెలెబ్రిటీలకు ఇడి పిలుపు

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్ కేసులో ఇడి అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో దర్యాప్తు వేగవం తం చేశారు. కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు ఇ డి అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. హీరో రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు నోటీసులు ఇస్తూ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో వె ల్లడించారు. ఈ నెల 23న రానా, 30న ప్రకాష్‌రాజ్ రావాలని ఆదేశించారు. వచ్చే నెల ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మిలు విచారణకు రావాలని నోటీసుల్లో స్పష్టం చే శారు.విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు గుర్తించారు. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్నలని మనీ లాండరింగ్ కోణం లో విచారణ చేయనున్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చే యనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఇడి అధికారులు ఇసిఐఆర్ నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడం తోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఇడి అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోస పో యినట్లు అధికారులకు ఫిర్యాదులందాయి. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఇడి అధికారులు, పోలీ సులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని వి చారణ జరుపుతున్నారు. ఈ కేసులో సుమారు 29 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. రానా, విజయ్ దేవరకొండ, లక్ష్మి మంచు, ప్రకాశ్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, యాంకర్ శ్రీముఖీ, విష్ణు ప్రియ, రితూ చౌదరి, యాంకర్ శ్యామల వంటి తదితరులపై కేసు నమోదు చేశారు. అలాగే సోషల్ మీడియా ఇన్ ఫ్లూయేన్సర్లైనా వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, నీతూ అగర్వాల, అమ్రతి చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పుండ, ఇమ్రాన ఖాన్, హర్ష సాయి, సన్నీ యాదవ్, తేజ, బండారు సుప్రీతలపై కేసు నమోదైంది. ఇక ఈ కేసు విచారణలో భాగంగా పంజాగుట్ట పోలీసులు పలువురు సెలబ్రిటీలను విచారించిన సంగతి విదితమే. విష్ణు ప్రియ, రితూ చౌదరితో పాటు పలువురిని ఈ కేసులో మేలో పోలీసులు విచారించారు. కాగా ఈ బెట్టింగ్ యాప్స్ అరికట్టేందుకు ఏకంగా ఆర్‌టిసి ఎండి, మాజీ సిపి సజ్జనార్ రంగంలోకి దిగారు. బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని రాష్ట్ర స్థాయిలో ప్రచారం కూడా నిర్వహించారు. పోలీసుల నుంచి ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఇడి ఇప్పటికే సేకరించింది. మరిన్ని వివరాలు



రాబట్టేందుకు నిందితులను విచారించాలని ఇడి నిర్ణయించుకుంది. ఇందులో భాగంగానే నిందితులకు ఇడి నోటీసులు ఇచ్చింది. నటులు రానా, విజయ్ దేవర కొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి వంటి స్టార్ యాక్టర్లకు ఇడి నోటీసులు ఇవ్వడంతో ఈ కేసులో ఏం జరగబోతుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

### గూగుల్, మెటాకు మరోసారి ఇడి నోటీసులు

ఇదిలా ఉండగా, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో గూగుల్ , మెటా సంస్థల ప్రతినిధులు ఇడి ఎదుట హాజరవలేదు. సంబంధిత సమాచారం, పత్రాలను సేకరించడానికి తమకు మరింత సమయం కావాలని ఆ సంస్థలు ఇడిని కోరినట్లు సమాచారం. దీంతో జూలై 28న ఆ సంస్థల ప్రతిని ధులు హాజరు కావాలంటూ ఇడి కొత్త సమన్లు జారీ చేసింది. పిఎంఎల్ఎ చట్టం కింద వారి వాంగ్మూలాలను ఇడి నమోదు చేయనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ , గ్యాంబ్లింగ్‌లలో మనీలాండరింగ్ , హవాలా లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఇడి కేసు నమోదు చేసింది. బెట్టింగ్ యాప్ లను తమ మాధ్యమాల్లో గూగుల్ , మెటాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి.బెట్టింగ్ యాప్ ల ప్రకటనలకు స్లాట్లు కేటా యిస్తూ వెబ్ సైట్ల లింక్‌లను అందుబాటులో ఉంచుతున్నాయని ఇడి వెల్లడించింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కాం విచారణలో ఇప్పటికే పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలను ఇడి విచారించింది.